అరుకు ఉత్సవాలు రద్దు చేయాలని ఆందోళన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు అరకులోయ లో ప్రభుత్వం నిర్వహించనున్న ఉత్సవాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కించు మండ వారపు సంతలో ఆందోళన చేశారు. గిరిజన గ్రామాల్లో తాగు నీరు, రోడ్డు వంటి సమస్యలతో గిరిజనులు ఇబ్బంది పడుతుంటే వాటిని పరిష్కారం చేయాల్సింది పోయి ఉత్సవాలు పేరిట ప్రజధనాన్ని వృధా చేయడం సరికాదని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.చిన్నస్వామి ఆరోపించారు. అరకు ఉత్సవాలు వద్దు, గిరిజన సంక్షేమ అభివృద్ధి ముద్దు అంటూ నినాదాలు సంతలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించిన హంగేరి, స్వీడన్ వాసులు

విశాలాంధ్ర - చింతూరు : ఆయుర్వేద వైద్యంతో అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులను న్యాయం చేసే అపూర్వమైన శక్తి దాగి ఉందని నిరూపించిన విషయం బుధవారం తేటతెల్లమైంది. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వద్దకు గత మూడు నెలల క్రితం కొరియర్ ద్వారా మందులు తెప్పించుకొని హంగేరి, స్వీడన్‌కు చెందిన వారి సమస్యలు పరిష్కారం అయి నందున. మరల బుధవారం రోజు రాజమండ్రి నుండి తమకు తెలిసిన తెలుగువారితో కలిసి నిమ్మల గూడెం గ్రామంలోని జమాల్ ఖాన్ ఆయుర్వేద వైద్యశాలకు తరలివచ్చారు. యూరప్ లోని హంగేరి దేశానికి చెందిన మౌనిక. స్వీడన్ కు చెందిన అనన్య బ్యాక్ పెయిన్, ఇతర సమస్యలు ఉన్నందున ఆయుర్వేద జమాల్ ఖాన్ మందులను వాడి నయం అయినందున మరల విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పట్ల పూర్తి నమ్మకం కలిగిందని. వన మూలికలతో తయారైన మందులు ఎంతగానో నమ్మకంతో పని చేశాయని అందుకే మరల ఇండియాకు వచ్చి తమకు తెలిసినా ఇండియన్ తో కలిసి జమాల్ ఖాన్ ఆయుర్వేద వైద్యున్ని సంప్రదించటం జరిగిందని ఆయన కలవడం చాలా సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - అడ్డతీగల : ఈనెల 20వ తేదీ సోమవారం నాడు అడ్డతీగల లోని వ్యవసాయ శాఖ కార్యాలయం పక్కన నివాసం ఉంటున్న పుడిగి మాణిక్యంకి చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది ఈ విషయం కూటమి నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి విజయభాస్కర్లు నిరాశ్రయులైన ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం గా పదివేల రూపాయలతో పాటు నిత్యవసర వస్తువులు కూటమి నేతల ద్వారా బుధవారం స్థానిక ఎమ్మార్వో మరియు హౌసింగ్ డిఈల సమక్షంలో అందజేయడం జరిగింది. అంతేకాకుండా అధికారుల ద్వారా ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సహాయ సహకారాలు అందిస్తామని మరియు నిరాశ్రయులైన కుటుంబానికి పక్కా గృహం మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బాలయోగి కుప్పాల జయరాం వీరలక్ష్మి బీరా వెంకట తదితరులు పాల్గొన్నారు ఈ సమయంలో ఎమ్మార్వో దృష్టికి అడ్డతీగల గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు తీసుకురావడం జరిగింది.

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవీపట్నం మండలం పోలవరం నిర్వాసితులకు తాళ్లూరు గ్రామస్తులుకు ఇళ్ల పట్టాలు పంపిణీ ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి చేతులు మీదగా లబ్ధిదారులు కు అందజేశారు. ఈ కార్యక్రమంకు సబ్ కలెక్టర్ కల్పశ్రీ అర్హులైన వారికి తాళ్లూరు గ్రామస్తులకు 107 మంది కి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు అక్కడికి వచ్చిన నిర్వాసితులకు ధైర్యం చెపుతూ ఎవ్వరు ఆ ధైర్యం వదొద్దని మీకు నేను ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి అసెంబ్లీలో పోలవరం నిర్వాసితులు కోసం వినిపించిన నా గళం మీరు వినే ఉంటారు నిర్వాసితులకి ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే న్యాయం జరిగే విధంగా పోరాడుతానని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి నిర్వాసితులకు మాటిచ్చారు. దేవీపట్నం మండలం మండల అధ్యక్షులు మరిసెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్న మిర్యాల శిరీష దేవి భాస్కర్ దేవీపట్నం మండలం నిర్వాసితుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వాసితుల ను ఉద్దేశించి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క నిర్వాసితునికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

కవి నూనె రమేష్ సాహితీ సేవలకు గుర్తింపుగా జాతీయ అవార్డు

విశాలాంధ్ర - చింతూరు : ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సంస్థగా పేరొంది సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ యస్ ఓ గుర్తింపు పొందింది. తెలుగు భాష - తెలుగు సంస్కృతి తెలుగు వైభవం- తెలుగు సాహిత్యం - తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో దూసుకువెళున్న శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మన్యం కవి నూనె రమేష్ కు సాహిత్య, సామాజిక రంగంలో చేస్తున్న సేవలనుగుర్తించి "జాతీయ యువ తేజం" ప్రతిభా పురస్కారాన్ని రచయిత నూనె రమేష్ విజయవాడ లో జరిగిన కార్యక్రమం లో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సి యి ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రామావతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ఇతర జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. మూడు ప్రపంచ రికార్డ్ కవి సమ్మేళనాలలో పాల్గొని ప్రపంచ రికార్డ్స్ లో పేరు నమోదు చేసుకొని, పదుల సంఖ్యలో జాతీయ శతాధిక కవి సమ్మేళనాల పురస్కారాలు పొంది,ఐదు వందలకు పైగా సామాజిక ఈతివృత్తాలతో కవితలు వ్రాసి,రెండు తెలుగు రాష్ట్రాలే కాక ఇతర రాష్ట్రాలలో కూడా సాహితీ పురస్కారాలు పొంది అనతి కాలంలోనే జాతీయ అవార్డు గెలుచుకున్న కవి రమేష్ ను గ్రామస్తులు, మండల ప్రముఖులు, స్నేహితులు అభినందించారు. ఇంతటి ఘనత సాధించడం పట్ల నూనె రమేష్ తల్లిదండ్రులు నూనె అజరయ్య దంపతులు ఆనందం వ్యక్తం చేసారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడింది కూటమి ప్రభుత్వమే : కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర - పాడేరు : విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేంది కూటమి ప్రభుత్వమేనాని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారం, వేలాది మంది తెలుగు వాళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి సంపాదించుకున్న సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం అని అన్నారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం గా ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ ఉక్కు ను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అప్పుల లోకి కురికుపోయిందన్నారు. ఈ సంక్షోభం నుండి గట్టు ఎక్కాలంటే 18వేల కోట్లు అవసరం అని కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్, ఎంపీ భరత్‌లు విన్నవించారని, స్పందించిన కేంద్ర మంత్రి ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టి చెల్లింపులకు 500కోట్లు ముడి సరుకు సంబంధించి అలాగే బ్యాంక్ అప్పులు చెల్లింపు కు రు.1,150 కోట్లు చొప్పున మొత్తం రు1,650 కొట్లును రెండు విడతల్లో కేంద్ర సాయం చేస్తుందన్నారు. సంక్షోభంలో ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాల నీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు విజ్ఞప్తి కృషి మేరకు ఫలితంగా 11,440 కోట్ల రూపాయలు సాయాన్ని కేంద్రం ప్రకటించడమే కాకుండా కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. ఇది చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం యొక్క స్టీల్ ప్లాంట్ పై ఉన్న చిత్తశుద్ధని కొనిడారు. నాడు 1994సం. లో నష్టాల పేరుతో బీఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడి ప్లాంటును అమ్మడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే స్వర్గీయ ఎర్రన్నాయుడు నాయకత్వములో టీడీపీ ఎంపీలు పోరాటం చెయ్యటం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రైవేటు పరం చేయకుండా ఆపిన ఘనత నాడు తెలుగుదేశం పార్టీ ది అని నేడు కూటమి ప్రభుత్వం లో నష్టాలలో ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఘట్టెంకించి అన్ని రకాలుగా ఆదుకునే భాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు .రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పై చంద్ర బాబు నాయుడు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. విజన్ ఉన్న నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాకురు సర్పంచ్ పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు స్టేట్ ఎస్టి సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి జన సేన మండల అధ్యక్షుడు కోటేశ్వర పడల్ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు రాజు కుమార్ బీజేపీ నాయకులు గంగరాజు టీడీపీ నాయకులు మురళి స్వామి జగదీష్ రాజేంద్ర తిరుపతి రాజు శాంతి రాజు అచ్చి బాబు శ్రీనివాసరావు మహేష్ లైకొన్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారిపై అధికారుల చోద్యం సరికాదు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : కోటా బియ్యం పక్కదారిపై అధికారులు చోద్యం చూస్తుండడం సరికాదని టీడీపీ మండల అధ్యక్షుడు తుడుము. సుబ్బారావు చెప్పారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద గిరిజనులకు నెల వారిగా ఉచిత రేషన్ కల్పిస్తోందన్నారు. ప్రతినెల విధిగా సివిల్ సప్లయ్ అధికారులు జీసీసీ ద్వారా గోదాములకు చేరువేస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో ఉచిత బియ్యం పంపిణీ చేయడానికి డిపోల ద్వారా గిరిజన లబ్ధిదారులకు డీలర్లు, పొదుపు సంఘాలు సక్రమంగా లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా కోట బియ్యాన్ని పక్కదారి పట్టించి లబ్ధిదారుల కళ్లల్లో మట్టి కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ గిరిజనులు ఆనందంగా జరుపుకోవాలనే సంకల్పంతో ముందుగానే కోటా బియ్యం, పంచదార, పప్పు, నూనె వంటి నిత్యావసర సరకులను డిపోలకు సరఫరా చేసినప్పటికీ డిఆర్ డిపోల నిర్వాహకులు బియ్యంతో పాటు ఆయా సరకులను బ్లాక్ మార్కెట్లకు తరలించి సంబంధిత డిపో నిర్వాహకుల జేబులు నింపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సక్రమంగా నిత్యవసర సరుకులు అందటం లేదని జీసీసీ మేనేజర్, గోదాము ఇన్చార్జిలకు ఫిర్యాదులు అందుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైన సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటూ, విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో జీసీసీలో చోటు చేసుకుంటున్నా కోట బియ్యం క్రమాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన మా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ దన్నెరావు, మండల కార్యదర్శి టి.చినగెన్ను, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కె.భాస్కర్‌రావు, బొంజుబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై వారాంతపు సమీక్ష

విశాలాంధ్ర - గంగవరం : ఉపాధి హామీ పనులపై వారాం తపు సమీక్ష నిర్వహించినట్లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో తెలిపారు. మార్చినాటికి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 10 నుండి 15 ఫారం పండ్లు, ఒక ఫిష్ పాండు 40 ఎకరాలలో ట్రెంచ్ పనులు, ఒక గోసాల, 50 వ్యక్తిగత సోక్ పిట్‌లు నిర్మించాలని టార్గెట్ గా ఇవ్వడం జరిగిందన్నారు. పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ప్రతీ ఒక్కరికీ 300 రూపాయలు రోజు వారి కూలీ వచ్చే టట్టు కొలతల ప్రకారం పని చేయించాలన్నారు. ఈ సమావేశం లో జేఈ పద్మనాభమ్, టెక్నికల్ అసిస్టెంట్లు, బిఎఫ్టి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

27న కురుపాంలో సంకల్ప్ మెగా జాబ్ మేళా

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఈ నెల 27 న కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంకల్ప్ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆం.ప్ర.రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ చదువుకొని, 18 ఏళ్ళు నిండి 28 ఏళ్ల లోపు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చన్నారు. ఈ మేళాలో 23 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై, అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను నైపుణ్యం వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తో పాటు బయోడేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో సోమవారం ఉదయం జాబ్ మేళా జరిగే ప్రదేశానికి హాజరు కావాలని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 6303493720, 89788 78557 మొబైల్ నెంబర్లను సంప్రదించి తెలుసుకోగలరని కలెక్టర్ పేర్కొన్నారు.

ఖరీఫ్ పై ప్రణాళికలో భాగంగా రైతులతో చర్చ

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర - పాచిపెంట : మండలంలో గల తాడూరు కొత్తవలస గ్రామాలలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రాబోయే ఖరీఫ్ పంటపై ప్రణాళిక విషయమై రైతులతో చర్చించారు .ముందస్తుగా రైతులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వ్యవసాయాధికారి కే తిరుపతిరావు అన్నారు. అలాగే చిరుధాన్యాల సాగు విస్తీర్ణంను పెంచాలని సాగు విస్తీర్ణంతోపాటు దిగుబడులను కూడా పెంచే దిశగా రైతులు ఆలోచనలు చేయాలని మేలైన వ్యవసాయ పద్ధతులను తెలియజేయడం పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు తాడూరు కొత్తవలస గ్రామంలో రైతు గమ్మెల ఎర్రయ్య పొలంలో గుళి పద్ధతిలో చోడి పంట ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు గులి చోడి సాధారణ పద్ధతి కంటే దాదాపు రెట్టింపు దిగుబడి ఇస్తుందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చిరుధాన్యాలను సరియైన మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు చోడి పంట విస్తీర్ణాన్ని పెంచుతూ దిగుబడిని కూడా పెంచేదిగా ఆలోచనలు చేయాలని కోరారు. అనంతరం రైతు చింత గంగయ్య పెరటి తోటలో పెంచుతున్న ద్రాక్ష చెట్టును పరిశీలించారు ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ద్రాక్ష చెట్టు బాగా కాపు కాస్తుందని చింతపల్లి నుండి ఎరువులను తీసుకువచ్చానని ఇప్పటివరకు ఎలాంటి తెగుళ్లు కూడా ఆశించలేదని కొన్ని కిలోలు ఊర్లో రైతులకు మరికొంత సాలూరు మార్కెట్ కు పంపించేసానని తెలిపారు. పెరటి ద్రాక్ష సాగు చేపట్టినట్లయితే అదనపు ఆదాయం వస్తుందని రైతు లందరూ పెరటి సాగు కోసం ప్రయత్నించాలని వ్యవసాయ అధికారి తెలిపారు. దిగవశీల గ్రామంలో రైతులతో రాబోయే ఖరీఫ్ సీజనకు పంటల ప్రణాళికపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్ ప్రకృతి సేద్య యల్ వన్ తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

విశాలాంధ్ర - బెలగాం : రైల్వేస్టేషన్ ప్లాట్ ఫామ్ పై యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెనారస్ ఎక్స్ ప్రెస్ వెళ్లిన తర్వాత 3వ నెంబరు ప్లాట్ ఫామ్ పై ఓ వ్యక్తి పడి ఉన్నట్లు ప్రయాణికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆయన వద్ద టిట్లాఘర్ నుంచి విశాఖకు వెళ్లే టికెట్ లభ్యమైంది. ఎలాంటి సమాచారం దొరక్కపోవడంతో బెనారస్ రైలు నుంచి జారిపడి ఉంటాడని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతుని వయసు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండొచ్చని అంచనా వేశారు. పార్వతీపురం రైల్వే పోలీసు హెచ్సీ రత్నకుమార్ కేసు నమోదు చేశారు. మృతిడి వివరాలు తెలిస్తే రైల్వే పోలీసులకు సమాచారం తెలపాలని హెచ్సీ రత్నకుమార్ చెప్పారు.

యూపీహెచ్సీ, టీకా కార్యక్రమం తనిఖీ చేసిన డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర - బెలగాం : జగన్నాధపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు టీకా కార్యక్రమాన్ని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టీ. జగన్మోహనరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ కొరకు సమీప గిరిజన గ్రామాల నుండి వచ్చిన గర్భిణీలతో మాట్లాడి ఆరోగ్య తనిఖీ వివరాలు ఎంసిపి కార్డులో పరిశీలించారు. కాన్పు తేదీలపై గర్భిణీలకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ జి. నిహారిక గర్భిణీలకు యుపిహెచ్సీలో స్కానింగ్ నిర్వహించారు. ప్రతీ రోజూ ఆరోగ్య కేంద్రానికి తనిఖీల కొరకు ఎంత మంది వస్తున్నారని ఓపి రికార్డులో పరిశీలించారు. వ్యాక్సిన్, మందుల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. లెప్రసీ, ఎన్సీడి సర్వేలు, అంగన్వాడీ, స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ల గురించి అడిగి గుర్తించిన ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. టీకా కార్యక్రమం అనంతరం డాక్టర్ జగన్మోహన్ కొత్తవలస 7, 8 వార్డులో సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంతమంది పిల్లలకు టీకాలు వేశారు, టీకా వివరాలు, ఆర్సిహెచ్ రికార్డులో పరిశీలించారు. మొబైల్ లో యూవిన్ పోర్టల్ పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తకుండా నవజాత శిశు ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు. గర్భిణీ, శిశు ఆరోగ్య సూచనలకు సంబంధించి పోస్టర్స్ టీకా కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎంజిఎం చాంద్, సూపర్వైజర్స్ సత్తిబాబు, ఇందిర, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధిక వేగం అత్యంత ప్రమాదకరం

ఎంవిఐ జెవిఎస్ఎస్ఎస్ ప్రసాద్

విశాలాంధ్ర - సాలూరు : అధికవేగం అత్యంత ప్రమాదకరమని సాలూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జెవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక డిగ్రీకళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపరాదన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి విధిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించాలన్నారు. పట్టణ సిఐ బి.అప్పలనాయుడు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధ నలకు లోబడి వాహన ములు నడపాలని విద్యార్థులకు సూచించారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడ్ చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సి పాల్ శ్రీనివాసమూర్తి,ఏపిఎస్ ఆర్టీసీ సాలూరు డిపో మేనేజర్ ఎ.భాస్కర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - సీతంపేట : మండలం లోని ఆధార్ క్యాంపులు నిర్వ హించడం జరుగుతున్నది. ఈరోజు మండ గ్రామపంచాయతీలో ఆధార్ కార్డు నమోదు కాని చిన్నపిల్లలకు ఆధార్ నమోదు చేయడం జరిగింది. ప్రజలంతా తప్పనిసరిగా ఆధార్ నమోదు చేసుకోవాలని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా లింక్ చేయించుకోవడం కొరకు ప్రత్యేకంగా తెలపడం జరిగింది అన్నారు. హౌస్ హెల్డ్ వివరాల జాబితాలో పేర్లు లేని వారు తప్పనిసరిగా సచివాలయం వచ్చి నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఆధార్ ఆపరేటర్ శ్వేత, పంచాయితీ కార్యదర్శి ఉమా మహేష్, రాజ్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సంధ్య, మహిళా పోలీస్ రాజేశ్వరి గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు ఆధార్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సహజ సంపదను నాశనం చేస్తున్న 'అత్యం'మైనింగ్‌ను రద్దు చేయాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలోని గరుగుబిల్లి మండలం చిన గుడబ రెవెన్యూ పరిధిలో అత్యం మైనింగ్‌కు ఇచ్చిన అన్ని రకాల అనుమతులు రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిడితి అప్పలనాయుడు డిమాండ్ చేసారు. బుధవారం అత్యం మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయనమాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహజ సంపద రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యం మైనింగ్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొంది ఇష్టా రాజ్యాంగా మైనింగ్ చేస్తుందని తెలిపారు.అడవులు, వాగులు, ప్రజల ఆరోగ్యం ఏవీ పట్టించుకోకుండా ప్రభుత్వం, ఎమ్మెల్యే, అధికారులు మైనింగ్ యాజమాన్యంకు వత్తాసు పలకడం మానుకోవాలని హెచ్చరించారు. ప్రజలు ఐక్యంగా పోరాటం చేయటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం : గేదెల రామకృష్ణ

విశాలాంధ్ర - సాలూరు : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో అట్టర్ ప్లాప్ అయిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ గేదెల రామకృష్ణ అన్నారు. ఆరు నెలల పాలనలో ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్సీ నిర్వహిస్తామని,యాభై వేల పైచిలుకు ఖాళీలున్నాయని వాటిని రెండు విడతలగా భర్తీ చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు 16 వేలతో డీఎస్సీని ప్రకటించిందన్నారు. అందులో పదివేల పోస్టులకు గత ప్రభుత్వం హయాంలోనే ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. వాటికి అదనంగా మరో ఆరువేలు కలిపి హడావుడి చేస్తున్నారన్నారు. ఈ డీఎస్సీ మెగా డిఎస్సీ కాదని దగా డీఎస్సీ అని అన్నారు. నిత్యవసరాల ధరలు అధికంగా పెరిగాయన్నారు. సంక్షేమ పథకాలు అమలు చెయ్యక పోవడంతో సంక్రాంతి పండగ కూడా కళ తప్పిందన్నారు. ఆరు నెలల్లో అమలు చేయలేకపోవచ్చు కానీ ఎప్పుడు ఇస్తారో తెలపాలని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణపార్టీ అధ్యక్షుడు సిగడాపు బంగారయ్య, సీనియర్ నాయకులు పుండరీకాక్షనాయుడు తదితరులు ఉన్నారు.

శీతాకాల రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం : డాక్టర్ హేమాక్షి

విశాలాంధ్ర - బెలగాం : శీతాకాలంలో ప్రబలే పలు ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో మంచి ఉపశమనం కలుగుతుందని సీతానగరం మండలం బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి పేర్కొన్నారు. పలు ఆరోగ్య సమస్యలతో వైద్యశాలకు వచ్చిన వారికి బుధవారం ఆమె తనిఖీలు చేపట్టి ఆయుర్వేద మందులు అందజేసి వినియోగించే విధానాన్ని వారికి తెలియజేసారు. వైద్యశాల ఆవరణలో ఉన్న వివిధ రకాల ఔషద మొక్కలు, వాటి ఉపయోగాలు గురించి అక్కడ వారికి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ ప్రతీ రోజూ ఆసుపత్రికి పలు ఆరోగ్య సమస్యలతో వస్తున్న వారికి ఆరోగ్య తనిఖీల నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రస్తుత చలికాలంలో జలుబు, పడిసెము, దగ్గు, ఆయాసం, ఉబ్బసం, గొంతు నొప్పి, దంత, చర్మ సంబంధిత సమస్యలు ఉంటున్నాయని, ఇందుకు అవసరమైన మందులు ఆయుర్వేద వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని, వృద్ధులు ఎక్కువగా వినియోగించుకుంటున్నారని తెలియజేసారు. ప్రాచీనకాలం నుండి మన దేశ ఆయుర్వేద వైద్య విధానాలపై ఎంతో ప్రాచుర్యం ఉందనీ, ఆరోగ్యం విషయంలో ఆయుర్వేదం ఆవశ్యకతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఎఎన్ఎం వై. పద్మ, తదితరులు ఉన్నారు.

ప్రత్యేక సదస్సును సద్వినియోగపరచుకోండి : తహశీల్దార్

విశాలాంధ్ర. వి.ఆర్.పురం : ఈనెల 23న అల్లూరి సీతా రామరాజు జిల్లా పోలవరం ముంపు గ్రామాల ప్రజలు ప్రత్యేక సదస్సును సద్వినియోగ పరచుకోవాలని స్థానిక తహసీల్దార్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో చింతూరు ఐటీడీఏ పీఓ కావూరి చైతన్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ సరస్వతి అధ్యక్షతన పోలవరం ముంపు గ్రామాల ప్రజలకు పోలవరం ఆర్ అండ్ ప్యాకేజీ రాకుండా వివిధ కారణాలు తో ఆగిపోయిన ముంపు బాధితులు చింతూరు ఐటీడీఏ పీఓ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాల యంలో జనవరి 23 ఉదయం 11 గంటలకు ప్రత్యేక సదస్సులో గ్రామ ప్రజలందరూ పాల్గొని దరఖాస్తులు చేసుకోని సద్వినియోగ పరచుకోగలరని మండల గ్రామ ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తాసిల్దార్ తెలియజేయడమైనది.

డి - పట్టాలకు జన్యూనిటీ సర్టిఫికెట్స్ ఇప్పించరూ...

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవిపట్నం మండలంలో గల పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపు లో ముంపుకు గురైన 44గ్రామాలలో కచ్చులూరు పునరావాస కాలనీలో గల నిర్వాసితులకు పెండింగు లో వున్న పట్టాలని లబ్ధిదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషదేవి విజయ భాస్కర్ చేతుల మీదగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో రెవిన్యూశాఖ అధికారులు మరియు సబ్ కలెక్టర్ గారు పాల్గొనగ జనసేనపార్టీ మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు ఎమ్మెల్యే శిరీషదేవికి లిఖిత పూర్వకంగా 44గ్రామాల్లో వున్నా లిడీలి పట్టాలకు జన్యూనిటీ సర్టిఫికెట్స్ ద్వారా గిరిజన రైతులకు పెండింగుల్లో వున్న రైతులకు లబ్ది చేకూర్చాలని అర్జీ ఇవ్వటం జరిగింది దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సబ్ కలెక్టర్ గారితో చర్చించి త్వరలోనే డీ పట్టాలా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు కర్రి మహేష్, ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గా ప్రసాద్ దొర, సీనియర్ నాయకులు పి.వి మూర్తి, తాళ్లూరి పవన్ కుమార్, సారపు ఉదయ్ కిరణ్, ధర్మరాజు, రాజేష్, సురేష్, సత్తిబాబు మట్టా సందీప్, శిరసం గోవింద్ మొదలైనవాళ్ళు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు నమోదు పరిశీలించిన ఎంఈఓ సామల

విశాలాంధ్ర - బలిజిపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదును మండల విద్యాశాఖ అధికారి -1 సామల సింహాచలం బుధవారం ప్రత్యేకంగా పరిశీ లించారు. పెద పెంకి గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాలలను, మిర్తివలస గ్రామంలో గల రెండు ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టీ లో ఉన్న విద్యార్థుల సంఖ్యను, హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. పైన తెలిపిన పాఠశాలల్లో రెగ్యులర్ అటెండెన్స్ ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల పేర్లను తొలగించి, వారిని తక్షణమే డ్రాప్ బాక్స్ లో నమోదు చేయాలని మండలంలోని హెచ్ఎం లందరికీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అలా చేయని పక్షంలో సంబంధిత హెచ్ఎం లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో ఏర్పాటు చేయనున్న మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, ఫౌండేషన్ పాఠశాలలను ఏర్పాటు చేయడంలో విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు తమ పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించినట్లు తెలిపారు.

కొత్త పనులు ఇవ్వాలి...పాత మేట్‌లను కొనసాగించాలి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : పార్వతీపురం మన్యం జిల్లాలో ఉపాధి కూలీలకు కొత్త పనులు ఇవ్వాలని, పాత మేట్ లను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. బుధవారం జియ్యమ్మవలస మండలం తుంబలిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. మోహన్రావు, జి.శ్రీనివాసరావులు ఉపాధి కూలీలతో కలసి నిరసన తెలియ చేసారు. ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ మన్యం జిల్లాలో వ్యవసాయ పనులు పూర్తయి 2 నెలలు కావస్తోంది కానీ పనులు లేక కూలీలు అందరూ వలసలు వెళ్లి పోతున్నారని, వలసలు వెళ్ళిన వారు సుదూర ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో పనులు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని వెంటనే జిల్లా మొత్తం దళితులకు, గిరిజనులకు, పేదలకు అందరికీ ఉపాధి పనులు కల్పించాలని వలసలు నివారించాలని డిమాండు చేశారు. అలాగే ప్రభుత్వం మారుతున్నప్పుడల్లా ఉపాధి మేట్ లను మారుస్తున్నారని కూటమి ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందన్నారు. గ్రామాల్లో పాత మేట్ లను తీసి కొత్త మేట్ లను నియమించడానికి ప్రయత్నం చేస్తున్నారని, పాత మేట్ లు ఇప్పటికే పని డిమాండు ఇవ్వడం, మస్తరు వెయ్యడం శిక్షణ ఇచ్చారని వీరిని తీసి కొత్తవారిని వెయ్యడం వలని పని డిమాండు, మస్తరు వెయ్యడం అన్నిటిలో ఇబ్బందులు వచ్చి ఉపాధి కూలీలకు పనులు ఇవ్వలేని పరిస్తితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి పాత మేట్ లను కొనసాగించాలని డిమాండ్ చేసారు. అలాగే కూలీలకు, పారలు, గునపాలు, తట్టలు ఇవ్వాలనీ సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజు కూలీ 600/రూపాయిలు ఇవ్వాలనీ డిమాండు చేశారు. మేట్ లకు ప్రోత్సాహం ఇవ్వాలనీ, టెంట్లు, మెడికల్ కిట్లు, వేసవి అలవెన్సు ఇవ్వాలనీ డిమండ్ చేసారు.

ఎంఎల్‌హెచ్‌పి లదే కలక్షన్ హవా...?

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంనికి వైద్యులకు భోజనాలు పెట్టేందుకు కలక్షన్...?

ఒక్కొక ఆశ నుండి నెలకు రూ 100/- వసూళ్లకు ఎంఎల్ హెచ్‌పి లు పాత్ర ....?

విశాలాంధ్ర - పాడేరు : సబ్ - సెంటర్స్‌లో ఎంఎల్ హెచ్ పిలదే హవా నడుస్తుంది అనడంలో ఎటువంటి సందేహమే లేదు....? వాళ్ళ క్రింద పని చేస్తూ సిబ్బంది అందరికీ నేనే మంత్రి నేనే రాజు అనట్లు వ్యహరిస్తూ తనదైన శైలిలో ఒక ఆట ఆడుతూ బొమ్మ ఆడిస్తున్న పరిస్తితి ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో నెలకొంది.ఎం ఎల్ హెచ్ పిలదే కలక్షన్ హవా...?కొనసాగుతుంది, ప్రతి నెల గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో వైద్యులకు బోజనాలు పెట్టేందుకు కలక్షన్...? కూడా చేసే బాధ్యత ఎం ఎల్ హెచ్ పిలు తీసుకోవడం, దానికి ఒక్కొక ఆశ నుండి నెలకు రూ 100/- వసూళ్లకు ఎం ఎల్ హెచ్ పిలు పాత్ర ....? పోషించడం దారుణం...! ఎందుకంటే ఆశ కార్యకర్తలకు ఇచే కొద్దిపాటి గౌరవ వేతనం, అటువంటిది ఏ మాత్రం దయ కనికరం లేకుండా వసూళ్లు, అంతేకాదు కొంతమంది ఎం ఎల్ హెచ్ పిలు ఆశల పట్ల దురుసుగా వ్యహరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. వాళ్ళు చెప్పినట్లు నడవక పోతే ఉద్యోగాలు ఉండవని బెదిరింపులు చేయడం ఇలా బెదిరింపులకు భయపడి ఎంత అడిగితే అంత ఇవ్వడం చేసే సందర్భాలు లేకపోలేదు. ఈ తంతు అంత వైద్యాది కారులకు తెలిసిన ఏమనక పోవడం గమనార్హం..... వీరి వేధింపులు భరించ లేక కొంతమంది ఆశ కార్యకర్తలు తమ తమ భర్తలకు వారి బాధలు వెల్లగక్కుతున్నట్లు విశ్వాసనియ సమాచారం... మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఓ సబ్ - సెంటర్ లో ఆశ కార్యకర్తకు ఎం ఎల్ హెచ్ పి మధ్య పెద్ద ఉద్దమే జరిగినట్లు ప్రచారం కూడా గత కొంత కాలంగా సాగింది. ఎంతవరకు నిజం అనే కోణంలో జర్నలిస్టు లు విచారించగా మబ్బులు కమ్మే నిజాలు బయటపడింది... దీని మీద సమగ్ర మైన సమాచారం కోసం జర్నలిస్టులు అన్వేషణ చేస్తున్నారు. కాగా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైద్యులకు బోజనాలు పెట్టేందుకు ఆశ కార్యకర్తల నుండిడబ్బులు కలక్షన్ చేస్తున్న ఎం ఎల్ హెచ్ పిలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని, కలక్షన్ చేసే అంశాన్ని విస్మరించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పశు ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

మండల పశువైద్యాధికారి మునికుమార్ బాబు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలో తురకనాయుడు వలస పంచాయతీలో బుధవారం జరిగిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోతుల నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఉచిత పశు ఆరోగ్య వైద్య శిభిరాలను నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం మండల పశువైద్యాధికారి నందివాడ మునికుమార్ బాబు మాట్లాడుతూ పశువులకు సంక్రమించే వ్యాదులపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పశువైద్య సిబ్బంది రైతుల ఇంటి వద్దకే వచ్చి పశువులకు, మేకలకు, గొర్రెలకు ఉచిత వైద్య అందిస్తారని ఈ ఉచిత ఆరోగ్య పశు వైద్య శిభిరాలను ఈ నెల 20 నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి సింహాచలం, మరడ శ్రీనివాసరావు, దత్తి శంకరరావు, దత్తి నరేష్, సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ అర్నిపల్లి శ్రీధర్, మండంగి ఈశ్వరరావు, పువ్వల ఈశ్వరరావు, బంకపల్లి మణికంఠ, మరిశర్ల ఝాన్సీ, గుణుపూరు నవ్య, మండంగి కామేశ్వరరావు, తోయక బలరాం, మండంగి రవికుమార్, మండంగి శ్రావణ్ కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉమ్మడివరం రెడ్డిగుంపు లో ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలసిన సిసి రోడ్డుకు బుధవారం సర్పంచ్ పూనెం సరోజిని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కింద వచ్చినటువంటి గ్రాంట్ ద్వారా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ పాయం లక్ష్మణరావు. సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుబీరక.సూర్యప్రకాశరావు, పోడియం శ్రీరామమూర్తి, శీరపు తాతబాబు, వేటగాని సూరిబాబు, నాల్లరపు ప్రకాశరావు, సారా పాండురాజు, వీర్ల నాగేశ్వరరావు, చిక్కాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అందుబాటులో లేని వైద్యులు..ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రజలు

విశాలాంధ్ర - కొమరాడ : గిరిజన ప్రజలకు నిత్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ వైద్య అధికారుల నిర్లక్ష్యంతో గిరిజన ప్రజలకు సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని ఆరోపణలు గిరిజన ప్రజలు నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో ఉన్న కునేరు రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనేక మారుమూల గిరిజన గ్రామాలు ఉన్నాయి. నిత్యం 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు వైద్య సేవలను అందించేందుకు హాస్పిటల్ ను వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు కానీ రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో దీన్నే అదునుగా చేసుకొని దిగువస్థాయి సిబ్బంది కూడా పూర్తిగా విధులకు గైహాజరవుతున్నారని ఆస్పత్రికి వస్తున్న రోగులు అంటున్నారు. కె ఆర్ బి పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్య అధికారులను ప్రభుత్వం నియమించింది. ఇద్దరు వైద్య అధికారులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండకపోవడంతో కొంతమేరకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని గిరిజన ప్రజలు అంటున్నారు. ఒక వైద్యాధికారి గ్రామాల్లో పర్యటన చేయగా మరో వైద్యాధికారి ఆసుపత్రిలో ఉండి ఆసుపత్రికి వచ్చిన రోగులకు తనిఖీలు చేసి వైద్య చికిత్సలు అందించాల్సి ఉంది. అలా కొన్ని సందర్భాల్లో జరుగుతున్నప్పటికీ అధిక శాతం ఆసుపత్రిలో ఒక వైద్యాధికారి కూడా అందుబాటులో లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వస్తున్న గిరిజన ప్రజలు అక్కడ ఉన్న దిగుతాయి సిబ్బందితో వైద్యం చేసుకొని ఇచ్చిన మందును తీసుకువెళ్లే పరిస్థితి ఉంటుంది. మరి కొన్ని సందర్భాల్లో డాక్టర్ వైద్య అధికారులు లేకపోయినప్పటికీ పూర్తి స్థాయిలో ఆసుపత్రికి ఇద్దరు వైద్యులు విధులకు హాజరు కావడంలేదని సిబ్బంది నుంచి వాదన వినిపిస్తున్నాయి. ఇద్దరు వైద్య అధికారులు ఉన్న ఈ ఆసుపత్రిలో విధులకు సర్దుబాటు చేసుకుని ఒక్కరు మాత్రమే హాజరవుతున్నారు. వచ్చిన వైద్యాధికారి కూడా కేవలం ఒక్క పూట విధులకే హాజరవుతున్నారు. ఉదయం 12:00 వరకు మాత్రమే ఓపి చూసి మామా అనిపించి వెళ్లిపోవడంతో ఆ తర్వాత, ముందు వచ్చిన గిరిజన ప్రజలకు సిబ్బంది వైద్య సేవలు అందించడంపై ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరే అయితే ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఇది ఒకటే కావడంతో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆర్ఎంపీ డాక్టర్లను పార్వతీపురం ప్రైవేట్ ఆసుత్రులకు గిరిజన రోగులు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో ఆర్థికంగా వైద్యం చేయించుకోవడానికి గిరిజన ప్రజలకు అవకాశం లేకపోవడంతో కొంత అప్పులు చేసి తప్పనిసరి పరిస్థితిలో ప్రైవేటు ఆసుపత్రులు చుట్టూ పరుగులు పెడుతున్నారు. వీరిలో కొంతమంది గిరిజనులు ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామాలకు వస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ల వద్ద చికిత్సలు చేయించుకుంటున్నప్పటికీ వారికి డబ్బులు ఇచ్చేందుకు అనేక అవస్థలు పడుతున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందకపోవడంతో ఈ గిరిజన ప్రజలకు వైద్య సేవలు డబ్బు ఇచ్చి కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని గిరిజన ప్రజలు వాపోతున్నారు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రికి పరుగులు పెట్టడంతో అక్కడ వారం రోజులు వరకు వైద్య సేవలు పేరిట ఉంచడంతో వారికి సమయంతో పాటు డబ్బులు కూడా అధికంగా ఖర్చు అయిపో తున్నాయి అని గగ్గోలు పెడుతున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్యంగా జిల్లాస్థాయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆసుపత్రిలో గ్రామాల్లో పర్యటిస్తున్నప్పటికీ వైద్యాధికారుల పనితీరు మెరుగుపరిచిపోవడంతో వైద్య సేవలో అంతంత మాత్రమే అందుతున్నాయని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా అలాగే గ్రామాల్లో కూడా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి గిరిజన ప్రజలకు వైద్యం అందించాలని గిరిజన ప్రజలు గిరిజన సంఘం నాయకులు కోరుతున్నారు.

బినామీ గిరిజనేతరుల భవన నిర్మాణాలు,వ్యాపార సముదాయాలు యధావిధి

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చింతలవీధిపంచాయతీ అనుకొని హైవే మీద అంతస్తు మీద అంతస్తు నిర్మాణం, వ్యాపార సముదాయాల నిర్మాణాలను గిరిజనుల పేరిట గిరిజనేతరులు నిర్మాణాలు చేస్తున్న పంచాయితీ అధికార్లు వారితో కుమ్మక్కై, అక్కడ జరిగే ప్రతి అంశం తెలిసిన కూడా చూసిచూడనట్లు వదిలేయడం సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. ప్రస్తుతం నిర్మాణంలోఉన్న వ్యాపార సముదాయాలు పూర్తిగా బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మాణాలు చేస్తున్న వాటికి సంబంధించిన పంచాయతీ అధికార్లు నోరుమే దపడం లేదు, ఇందులో గిరిజనేతరులైన వ్యాన్ నాయుడు(కలసి నాయుడు)కు, శోభ అప్పారావు బినామీ, చింతల వీధి కిరాణా యజమాని గబ్బడ. శ్రీను, గబ్బడ. గణేష్, గబ్బడ. సతీష్ ముగ్గురు అన్నదములు నిర్మిస్తున వ్యాపార సముదాయానికి కొర్ర. సావిత్రి పేరిట బినామీ కొనసాగుతుండగా కనీసం పిసా కమిటి కూడా దృష్టి పెట్టక పోవడం శోచనీయం. కొన్ని దానికి ల్యాండ్ కన్వర్సింగ్ కూడా చేయకుండానే గతంలో చింతల వీధి పంచాయతీ లో వి ఆర్ ఓగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ చీకటి ఒప్పందాలు చేసుకొని అనుమతులు ఇచ్చిన సందర్భాలు లేకపోలేదు. ప్రస్తుత విఆర్ఓ కూడా పంచాయతీ మీద పట్టు సాధించినట్లు కనబడడం లేదు. అసలు చింతల వీధి పంచాయతీ లో ఎం జరుగుతుంది. అధికార్ల కళ్ళు ఈ పంచాయతీ పైనే ఎందుకు పడింది....? పాడేరు పట్టణానికి దీటుగా అనతి కాలంలో హైవే రావడం ఎక్కడి భూములకు రెక్కలు రావాదమే ఇందుకు కారణమని చెప్పకతప్పదు. అదృష్టం వరించినట్లు రెవిన్యూ అధికారులకు, పంచాయతీ అధికారులకు కాసుల పంట పండినట్లు మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైన పేర్కొన్న బినామీ వ్యవస్థ నడిపే గిరిజనులక ప్రభుత్వ పరంగా అందే రాయితీలను పూర్తిగా రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మాణాలు చేస్తున్న భవనాలను ప్రభుత్వం స్వాధీన పరచుకుని ప్రభుత్వానికి ఆదాయ వనరులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలుగిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండల పరిధిలో గల గడసింగపురం గ్రామానికి చెందిన భార్యాభర్తలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలలోకి వెళ్తే జియ్యమ్మవలస మండలం గడసింగుపురం గ్రామానికి చెందిన గొర్లి మన్మధరావు (38) బ్రతుకుతెరువు నిమిత్తం విశాఖపట్నం మూడు సంవత్సరాల క్రితం వెళ్లి పరవాడలోని బయోకాన్ ఫార్మా కంపెనీలో వెల్డర్ గా పనిచేస్తున్నాడు. అప్పటి నుండి అక్కడే పని చేస్తూ తన భార్య పిల్లలను పోషించు కుంటున్నాడు. బుధవారం ఉదయం తన భార్య అరుణకుమారి (32)తో కలసి బ్యాంకు పని నిమిత్తం గాజువాకకు బయలుదేరాడు. అగనం పూడి టోల్ గేట్ సమీపంలో నర్సీపట్నం నుంచి వడ్లపూడి వైపు వస్తున్న లారీ అకస్మాత్తుగా ఎడమ వైపు తిరగడంతో బైక్ హ్యాండిల్ లారీని ఢీ కొట్టింది. భార్యాభర్తలు ఇద్దరూ కుడి వైపునకు పడి లారీ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. వీరికి నిఖిల్ (14) నీలవేణి (12) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిఖిల్ విశా ఖలోని తొమ్మిదవ తరగతి, నీలవేణి ఏడవ తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రుల మృతితో వీరిద్దరూ అనాధలయ్యారు. దీంతో మృతిని స్వ గ్రామం గడసింగపురం శోకసంద్రంలో మునిగిపోయింది.

శిశు ఆధార్ నమోదు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - అడ్డతీగల : అడ్డతీగల ఐసీడిఎస్ కార్యాలయం లో సీడీపీవో వై.సుధ ఆధ్వర్యంలో బుధవారం శిశు అధార్ నమోదు కార్యక్రామం జరిగింది. ఐసీడీఎస్ పీడి సూర్యలక్ష్మి ఆదేశాల మేరకు అడ్డతీగల పోస్టల్ శాఖ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ సమన్వయంతో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సీడీపీవో సుధ తెలిపారు. సుమారు 75మందికి అధార్ ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఐసీడిఎస్ సిబ్బంది, పోస్టల్ మేనేజర్ బాలాజి తదితరులు పాల్గొన్నారు.

మామ అల్లుళ్ల కోట్లాటలో ఒకరు హత్య

విశాలాంధ్ర - ఎటపాక : మామ అల్లుళ్ల కోట్లాటలో ఒకరు హత్య గురైన ఘటన ఏటపాక మండలం చోడవరం పంచాయతిలోనీ ఎర్ర కుంట లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకార ఎటపాక మండలం చోడవరం గ్రామం ఎర్రకుంట కాలనీలో తుమ్మల సునీల్‌కి, అతని మామగారైన పోడియం చిన్న చెంచయ్య మధ్య జరిగిన గొడవలలో చెంచయ్య కు అడ్డుగా వెళ్ళిన వైజాగ్‌కు చెందిన రాజు అనే వ్యక్తి తుమ్మల సునీల్ అను వ్యక్తి తల వెనుక భాగంలో కర్రతో బలంగా కొట్టగా అడ్డుగా సునీల్ కి సహాయంగా వెళ్లిన రాజు కు వెనుక తల భాగంలో తగలడంతో అక్కడే మృతి చెందాడు. చనిపోయినాడు. దీనిపై ఎటపాక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజు గత 20 సంవత్సరాల క్రితం వైజాగ్ నుండి పనులు నిమిత్తం వచ్చి చోడవరం గ్రామంలో ఉంటూ ఇంటింటి పనులు చేసుకుంటూ వాళ్ళు పెట్టిన తిండి తింటు జీవనం కొన సాగిస్తున్నడని. అయితే చనిపోయిన (హత్యకు గురైన) రాజుకు సంబంధించిన బంధువులు వివరాలు ఏమి కూడా తెలియ రాలేదనీ. ఎవరికైన ఆచూకి తెలిస్తే ఎటపాక పోలీసు వారుకీ తెలుపగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు.

ఎటపాక. 6304181609.
ఎటపాక. 8247300037.
8500711366.

హిందూ స్మశాన వాటికకు మట్టి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు

ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ రాజు

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక హిందూ స్మశాన వాటికకు మట్టి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని స్థానిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అనూష దేవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సాధారణ సర్వ సభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి లేవనెత్తిన వివిధ సమస్యల పరిష్కారం లో భాగంగా స్పందించిన ఏపీఓ రాజు ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, వైకాపా అల్లూరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిందాడ అప్పారావులతో కలిసి స్థానిక స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికకు అత్యవసరంగా కావలసిన రహదారి నిర్మాణానికి సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు కీలో మీటరు రహదారికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ తరతరాలుగా హిందూ స్మశాన వాటికలో సమస్యలు రాజ్యమేలు తున్నాయన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా స్మశాన వాటిక లేక పోవడం, ఉన్న స్మశాన వాటిక స్థలానికి రక్షణ గోడ లేకపోవడంతో కబ్జాకు గురయ్యే ప్రమాదం లేక పోలేదన్నారు. స్మశాన వాటిక లోపలకు మృత దేహాలను తీసుకు వెళ్లేందుకు కనీసం సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు తలెత్తు తున్నాయని, వర్షా కాలంలో ఈ పరిస్థితి మరింతగా ఉంటుందన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులను అదిగమించాలనే ఉద్దేశంతో సర్వ సభ్య సమావేశంలో ఈ సమస్యలను లేవనెత్తడం జరిగిందన్నారు. స్పందించిన ఉపాధి హామీ పథకం ఏపీఓ వెంటనే స్మశాన వాటికను సందర్శించి అక్కడ ముందుగా అవసరమైన రహదారికి సంబంధించి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, స్పందించిన ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారితో వైకాపా మహిళా నాయకురాలు సోమరాజు, నాయకులు ఎం.దారబాబు, నాగేశ్వరరావు, చిందాడ దారబాబు తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుల జోరు.... జనం బేజారు..మత్తులో జోగుతున్న పల్లెలు

- కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలు

పెడదారి పడుతున్న యువత

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర - ఎటపాక : తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకనిలి లిపల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. మండలంలోని నెల్లిపాకా, ఎటపాక లో వైన్స్ షాపులు అధికారంగా ఉన్నాయి. వాటిని నుండీ నేరుగా బెల్టు షాపులకు మద్యం తరలి పోతుంది. దీంతో పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. మండల కేంద్రాలలో, గ్రామాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలు స్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. మండల కేంద్రం సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటు న్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు హెటల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు. మండలంలోని నెల్లిపాక, ఎటపాక వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు. కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది. అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎంఆర్పీకి మించి అమ్మొచ్చనే ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు. వైన్ షాపులలో మామూలు లిక్కర్ ఉంచి... బెల్ట్ షాపులకు మంచి మందులు సప్లై చేస్తున్నారు. పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై రూ.50 వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు పంపిస్తున్నారు. మొదట ఎమ్మార్పీ పై రూ.30 అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో ఏకంగా క్వార్టర్ బాటిల్ పై రూ.30 అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారు. వాళ్లు మరో రూ.40 చూసుకొని కస్టమర్లకు ఇస్తున్నారు. వైన్ షాపుకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని, ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతున్నారు. దీంతో కొన్నిసార్లు షాపులోని సిబ్బందితో మందు బాబులు గొడవకు దిగుతున్నా పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. బెల్టు షాపుల తీరు మూడు పువ్వులు ఆరుకాయలుగా మారుతుంది. కానీ మందుబాబుల కుటుంబాలు మాత్రం రోడ్డున పడుతున్నాయి. ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ అడ్డు అదుపులేకుండా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. వైన్ షాపుల యజమానుల నిర్వాహకంతో మండలంలో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. దీనిని అరికట్టాల్సిన అధికారులు వంత పడటం తో మద్యం ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఇకనైనా ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ స్పందించి బెల్టు షాపుల అక్రమ దందా ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలంలోని గన్నవరంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభ మయ్యాయి. స్థానిక ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రవీణ్ పర్యవేక్షణలో పనులు చెపట్టారు. గ్రామ పరిదిలోని స మూలిశెట్టి వారి వీదికి ఎంపిపి నిధులు ద్వారా రోడ్డు మంజూరు చేయడంతో రోడ్డు మంజూరు చేసినందుకు గ్రామ పంచాయితీ వారికి కాలని వసూలు హర్షంవ్యక్తంచేశారు. ఈ సంధర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని మిగతా అన్నీ కాలనీ వాసులకు రోడ్లు, డ్రైనేజీ కోసం ప్రణాళికలు పంపామని మంజురు కాగానే త్వర లోనే పనులు ప్రారంబిస్తామన్నారు. గ్రామ పంచాయతి అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.

విశాలాంధ్ర

పేజీ : 3

అల్లూరి సీతారామరాజు

పార్వతీపురం మన్యం

గురువారం 23, జనవరి 2025

ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యమందించండి

- రోగుల పట్ల సామరస్యపూర్వకంగా వ్యవహరించండి
- వైద్యులు, వైద్య సిబ్బంది మధ్య సమన్వయం అవసరం
- అల్లూరి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా, విశాఖ డిసిహెచ్ఎస్ శంకర్ ప్రసాద్

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు, రోగులతో సామరస్యంగా మాట్లాడాలని అల్లూరి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా అన్నారు. విశాఖ డీసీహెచ్ఎస్ శంకర్ ప్రసాద్ తో కలిసి బుధవారం వాము గెడ్డ గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల ఆ గ్రామంలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందిన విషయం వివిధ దినపత్రికలలో కథనాలుగా ప్రచురితం కావడంతో జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మణిదీప్, చింతపల్లి ఆసుపత్రి సూపరిండెంటెంట్ ప్రభావతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని 53 మంది నవజాత, శిశువులు చిన్నారులకు, అదేవిధంగా గర్భిణీలు బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. అనంతరం చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన వైద్యులు వైద్య సిబ్బందితో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజాత శిశువుల మృతిపై విశాఖపట్నం కేజీహెచ్ నుంచి వైద్య ఆరోగ్యశాఖ బృందం వచ్చి విచారణ నిర్వహిస్తారన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యులు కొరత ఉందని, త్వరలో వైద్యులను భర్తీ చేస్తామన్నారు. మొట్టమొదటిగా చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమిస్తామన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యమందించాలని, రోగులతో సామరస్య పూర్వకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఉన్న వైద్యులు శతశాతం సర్వీసు అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదన్నారు. వైద్యులు విధుల సమయంలో అత్యవసరం అయితే తప్ప రోగులను విస్మరించి చరవాణి లలో (సెల్ఫోన్లో) సంభాషిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. జనన ధ్రువపత్రాలు ఇచ్చేటప్పుడు నగదు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని, విచారణలో నిజానిజాలు తేలితే చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని, బయట మందులు కొనుక్కోవాలని సూచించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చేలా వైద్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించి రోగులకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి సూపరిటెండెంట్ ప్రభావతి, చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, నర్సింగ్ సూపరిండెంట్ పద్మావతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - చింతపల్లి : రహదారి ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలోని అంతర్ల గ్రామం వద్ద గల ఆదివాసి ట్రస్ట్ సభ్యుడు కొర్ర బాలయ్య రహదారి పక్కన ఉన్న టీ దుకాణంలో చాయ్ (టీ) త్రాగి, ట్రస్ట్ కార్యాలయం వద్దకు నడుచుకుంటూ వెళు తుండగా అదే సమయంలో మల్లవరం గ్రామానికి చెందిన గిరిజన యువకులు కిల్లో నర్సింగరావు, కొర్ర బంగార్రాజు ద్విచక్ర వాహనంపై గూడెం కొత్త వీధి వైపు వెళుతూ బాలయ్యను ద్విచక్రవాహంతో బలంగా ఢీ కొనడంతో బాలయ్యకు రెండు కాళ్లు విరిగాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు క్షతగాత్రులను అంబులెన్స్ సహాయంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా ఏరియా ఆసుపత్రి ఎముకల (ఆర్థోపెడిక్) వైద్యుడు సాయికృష్ణ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కాలంలో మన్య ప్రాంతంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు పరిమితికి మించిన వేగాన్ని ప్రదర్శించడంతో రహదారి ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం కనీసం వాహనాలను ఎంత వేగంతో నడపాలి, మలుపుల వద్ద ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే వాటిపై అవగాహన లేని కారణంగా యువత ప్రమాదాల బారిన పడుతున్నారని, నియంత్రించవలసిన సంబంధిత అధికారులు సైతం చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా పరిమితికి మించి వేగాన్ని ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, వాహనదారులకు, యువతకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంతీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కన్నాయి గూడెంలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఎటపాక : మండలం నందిగామ, పిచ్చుకల పాదులో పశు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పెను బెల్లి నాగమణి హాజరైనారు. సంధర్భంగా మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలనీ, ఈనెల 31 వరకు ప్రతి గ్రామ పంచాయితీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించారు.గర్భకోశ వ్యాధులకు వైద్యం చేసినట్లు తెలిపారు. బాహ్య, పరాన్న జీవులను నిర్మూలనకు వైద్యం చేయడము జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ ప్రభాకర్, ఏ హెచ్ ఎస్ ధర్మరాజు, అల్లేస్, రమేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

పెన్ పవర్ పాత్రికేయునికి ద్విచక్ర వాహన ప్రమాదం

తీవ్రంగా గాయపడిన పాత్రికేయుడు చంటిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : ద్విచక్ర వాహన ప్రమాదంలో జీకే వీధి పెన్ పవర్ పాత్రికేయుడు మాదిరి చంటిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం స్వగ్రామం దొడ్డికొండ నుండి ద్విచక్ర వాహనంపై జదుమూరు గ్రామం వెళుతుండగా జదుమూరు గ్రామ సమీపంలో హఠాత్తుగా మేకలు అడ్డు తగలడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడు చంటిబాబును హుటాహుటిన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఎముకల వైద్యాధికారి (ఆర్థోపెడిషియన్) సాయికృష్ణ ప్రథమ చికిత్స తో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి కుడి చేయి విరిగినట్లు గ్రహించి చికిత్స చేసి చేతికి కట్టు వేశారు. అదే క్రమంలో ఎడమకాలి మోకాలి వద్ద గాయానికి చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని పెదమట్లపల్లి గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా నిలిపి వేయడాన్ని నిరసిస్తూ మండల సిపిఎం ఆధ్వ ర్యంలో ఈరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనకుండా ఉండడంవల్ల ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చినటువంటి రైతులు 10 రోజులుగా ఎదురుచూపులు చూస్తున్నారని అన్నారు. మండలంలో గోదావరి వరదల వలన వెనక వేసిన వ్యవసాయం వలన వచ్చినటువంటి వరి ధాన్యం వెంకన్నగూడెం, రామవరం , చొప్పల్లి, మొద్దులగూడెం , గుర్రంపేట ,నూతిగూడెం ,సున్నం వారి గూడెం, తదితర గ్రామాల్లో ఇప్పటికీ ఉందని ధాన్యం కొనుగోలు నిలిపి వేయడం వల్ల ఆ రైతులందరూ ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పునరుద్ధరించాలని లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి ధాన్యం తీసుకొని వెళ్లి ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిందని అధికారులు కొనుగోలు చేయకుండా నిలుపుదల చేస్తున్నారని అన్నారు. ధాన్యం కేంద్రంలో తీసుకొచ్చినటువంటి వరి ధాన్యం ఎండకు ఎండుతూ రోజురోజుకు ధాన్యం రంగు మారే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్ మూర్తి ,శీరపు తాతబాబు, గుండెపుడి లక్ష్మణరావు, కారం సుందరయ్య, కారం సత్తిబాబు, వేటగాని సూరి, రైతులు పాల్గొన్నారు.

ఇందుకూరు పీసా ఎన్నిక ఏకగ్రీవం

ఉపాధ్యక్షురాలిగా కందికొండ గౌరీశ్వరి, కార్యదర్శిగా కొమరం బాపన్న దొర

విశాలాంధ్ర - దేవీపట్నం : మండలంలోని ఇందుకూరు గ్రామపంచాయతీ పీసా ఎన్నికలు ఎన్నికలు ఎట్టకేలకు పూర్తి అయ్యాయి. ఒకటి కాదు రెండు కాదు నాలుగు సార్లు వాయిదా పడుతూ రాగా ఇందులో ఓటర్లు అధికారులు అందరు విసుగు చెందారు. నేడు జరిగిన ఎన్నికల్లో డిప్యూటీ తాసిల్దార్ కె. జనార్ధన్ ఎన్నికల అధికారిగా, ఇందుకూరు సర్పంచ్ కోసు లక్ష్మణ దొర, ఏవో ఎం వెంకటేశ్వర్రావు, ఇందుకూరు సెక్రటరీ సత్యనారాయణ, ఇందుకూరు పేట పంచాయతీ కార్యదర్శి ఎండి రజక్, రవి, పోలీసు బందోబస్తు మధ్య ఆధ్వర్యంలో పిసా గ్రామ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగినది. ఇందుకూరు పిసా గ్రామ సభ ఎన్నికలు గతంలో కోరం లేదని ఐదుసార్లు వాయిదా వేయడం జరిగినది ఈసారి అధికారులు పట్టు పట్టి ఎలాగైనా పిసా గ్రామసభ నిర్వహించాలని కృతనిత్యంతో ఏకగ్రీవంతో ఎన్నిక నిర్వహించడం జరిగినది దీనితో ఇందుకూరు పిసా గ్రామ ఉపాధ్యక్షురాలుగా ఇందుకూరు మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి ని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అదేవిధంగా కార్యదర్శిగా కొమరం బాపన్న దొరను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అనంతరం కందికొండ గౌరీశ్వరికి టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం టిడిపి మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు, ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ళ చంటిబాబు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ మచ్చు చిన్ని,బీసీ నాయకులు ముచ్చు నాగేశ్వరరావు, కొమరం మల్లేష్ ఈరేటి బ్రహ్మాజీ, శత్రు చర్ల రామభద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

అతిసారం వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోండి

రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : అతిసారం వ్యాప్తి చెందకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జగదీశ్వరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక గౌదువీధి, గాంధీనగర్ వీధిలోగల డ్రైనేజ్ లలో పైపులైను పరిశీలించి అతిసారం వ్యాప్తి చెందడానికి గల కారణాలను అధికారులకు అడిగి తెలుసుకొని అతిసారం నుండి కోల్కొన్న బాధ్య తులను పరా మర్శించారు. గాంధీ నగర్ వీధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రస్తుతం అతిసారం నుండి కోల్కొన్న వారి యొక్క వివరాలు యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మందులు అందుబాటులో ఉన్న వివరాలు గూర్చి డాక్టర్ చీకటి శంకరరావుకు అడిగి తెలుసుకొని ముందస్తుగా గ్రామంలో ఇంటింటి సర్వే చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే పంచాయతీ, ఆర్డబ్ల్యూ అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధుల్లో డ్రైనేజ్ వ్యవస్థను పరిశుభ్రపరిచి త్రాగునీటి కొళాయి పైపులైన్లు లీకుల్ లేకుండా చూసుకొని అన్ని ట్యాంకులు శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి, ఆర్డబ్ల్యూస్ డిఈ కె. నాగేశ్వరరావు, ఏ ఈ అర్. వేణుగోపాల్ , పంచాయతీ ఈవో ఎం. ధనంజయరావు, మండల కన్వీనర్ కె.వి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోల రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ జివి రమణమూర్తి, జనసేన మండల కన్వీనర్ ఎస్. వంశీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.